ప్రజాశక్తి

శనివారం 11 జనవరి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

'బరి' గీస్తున్నారు...

- కోడిపందేలు, జూద క్రీడలకు వ్యవసాయ భూములు సిద్ధం
- ఏర్పాట్లలో నిర్వాహకులు తలమునకలు
- సంక్రాంతికి ప్రత్యేక అనుమతులని ప్రచారం



ఉంగుటూరులో సిద్ధమవుతున్న బరి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సంక్రాంతికి కోడి పందేలు వేస్తే సహించమని పోలీసులు చేస్తున్న హెచ్చరికలను పందెంరాయుళ్లు బేఖాతరు చేస్తున్నారు. మేం తగ్గేదేలే పండుగకు పందేలు ఎవరాపుతారో చూస్తామని పందెంరాయుళ్లు సవాల్ విసురుతున్నారు. పండుగ సమీపిస్తుడటంతో వ్యవసాయ భూములను చదును చేసి కోడిపందేలు, పేకాట కోసుల నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు.

సంక్రాంతి పండుగ సంప్రదాయం ముసుగులో ప్రతి ఏటా కోడి పందేలు, జూద క్రీడలు నిర్వహణను సాగనివ్వమని పోలీసులు ప్రతి ఏటా చెప్పడం రివాజుగా మారిపోయింది. కోడి పందేలు, పేకాటల కోసులు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు అర్జిస్తున్న నిర్వాహకుల దెబ్బకు చేతులెత్తేయడం చూస్తునే ఉన్నాం. ఈ ఏడాది అదే పరిస్థితి. ఇప్పటికే జిల్లాలో కోడి పందేలు, జూద క్రీడలకు పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములను చదును చేస్తున్నారు. బోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు భారీగా పందేలు సాగుతాయని నిర్వాహకులు ప్రచారం చేస్తున్నారు. ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరులో ఎకరంన్నర, బాపులపాడు మండలంలోని అంబాపురంలో ఐదు ఎకరాలు, గుడివాడ పట్టణంలోని బైపాస్‌రోడ్డు గౌతమ్ కాన్వెప్ట స్కూల్ వద్ద తొమ్మిది ఎకరాలు, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు సమీపంలో ఐదు ఎకరాలు, పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు, గొడవర్రు, ఈడుపుగలు, పోరంకి-నిడమానూరు రోడ్డు, పామర్రు (మిగతా 2లో)

భూ సమస్యలపై 4,825 దరఖాస్తులు

- ముగిసిన రెవెన్యూ సదస్సులు
- పరిష్కార గడువు 40 రోజులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పట్టాదారు పాస్‌బుక్‌లు మంజూరు చేయాలని, అడంగల్‌లోని సవరణలు కోసం, భూముల కొలతల్లో వ్యత్యాసాలు, నిషేదిత భూముల జాబితా 22ఏలో చేరిన ప్రయివేటు భూముల సమస్యలు పరిష్కరించాలని మీ కోసంకు వస్తున్న అర్జీలు సకాలంలో పరిష్కారం అవ్వడం లేదు. బాధితులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. ఈ పరిస్తితుల్లో ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికకి కృష్ణాజిల్లాలో 2023 డిసెంబర్ ఆరో తేదీ నుంచి 2024 జనవరి ఎనిమిదో తేదీ వరకు నెల రోజులకుపైగా రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. ఈ సదస్సుల్లో . భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేశారు. జిల్లాలోని 508 గ్రామాల్లో జరిగిన ఈ సదస్సుల్లో 4,825 అర్జీలు వచ్చాయి. ఈ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు రెవెన్యూ అధికారులు 45 రోజుల్లో పరిష్కారం చూపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే గడువులో ఐదు రోజులు ముగిసింది. మిగిలిన 40 రోజుల్లో రెవెన్యూ అధికారులు ఎన్ని అర్జీలు పరిష్కరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

అర్జీలు..పరిష్కారాలు

కృష్ణాజిల్లాలో 508 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సదస్సుల్లో వివిధ సమస్యలపై 4,825 దరఖాస్తులు వచ్చాయి. 1,490 దరఖాస్తులు పరిష్కరించినట్లు జిల్లా అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా మచిలీపట్నం రెవెన్యూ డివిజన్‌లో 2,215 అర్జీలు రాగా 982, గుడివాడ డివిజన్‌లో1553 అర్జీలకు 276, ఉయ్యూరులో 1057 అర్జీలకు 276 పరిష్కరించారు. భూముల రీసర్వేపై 367, రెవెన్యూ సమస్యలపై 1,042, రికార్డు ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) 1,982, అస్సైన్‌మెంట్ భూముల ఇళ్ల స్థలాల సమస్యలపై 134, 22ఎ 253, ఇతర సమస్యలపై 694, కుల ధ్రువీకరణ పరిశీలకు 191 అర్జీలు వచ్చాయి.

22ఎ సమస్యల పరిష్కారమే కీలకం

జిల్లాలో 22ఎ భూముల సమస్య కీలకంగా ఉంది.. ఆరు కేటగిరీల్లో 29,380 ఎకరాలు భూములు ఈ జాబితాలో చేరాయి. దీనిలో ప్రయివేటు భూములు, బ్రిటీష్‌కాలంలో వేలంలో రైతులు కొనుగోలు చేసిన వ్యవసాయ భూములు పెద్ద సంఖ్యలో చేరాయి. నిషేదిత జాబితాలో చేరడంతో భూములను కుటుంబ అవసరాలకు క్రయ విక్రయాలు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. కోడూరు, నాగాయలంక మండలాల్లో అత్యధిక సంఖ్యలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా సమస్య పరిష్కారం అవ్వడం లేదు. బాధితులు తాజాగా ఈ సదస్సుల్లోనూ దరఖాస్తులు చేశారు. ప్రభుత్వం, అధికారులు తమ సమస్యలకు పరిష్కారం చూపుతారని ఎదురు చూస్తున్నారు.

కిటకిట

- విజయవాడ బస్టాండ్లో ఎటు చూసినా ప్రయాణికులే
- బస్సుల వద్ద తొక్కిసలాటలు
- సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ప్రయాణాలు
- గంటల తరబడి నిరీక్షణ
- చేతులెత్తేసిన ఆర్‌టిసి యాజమాన్యం

ప్రజాశక్తి-విజయవాడ

ప్రయాణికులతో పిఎన్ బస్‌స్టేషన్ కిక్కిరిసిపోయింది. ప్రయివేట్ కళాశాలలకు, విద్యాలయాలకు సెలవులు ప్రకటించడంతో వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఏకంగా వరుసగా ఐదు రోజుల పాటు సెలవులు రావడంతో ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వారి వారి సొంత గ్రామాలకు బయలుదేరడంతో ఒక్క సారిగా బస్‌స్టేషన్ ప్రాంగణం మొత్తం జనసందోహం అన్నట్లు తయారయింది. ఒకవైపున వందల సంఖ్యలో ఆర్టీసి సర్వీసులు, మరొక వైపున వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగులు, రోజు వారీ ప్రయాణికులతో పిఎన్ బస్‌స్టేషన్‌లోని ప్లాట్‌ఫారాలు మొత్తం ప్రయాణికులతో నిండిపోయాయి. ఈ పరిస్థితి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రయాణికుల సందడి నెలకొన్నది. ఆర్టీసి అధికారులకు సర్వీసులను, ప్రయాణికులను నియంత్రించడం తలకుమించిన భారంగా తయారయింది. ప్రధానంగా చైతన్య, నారాయణ, ఇతర ప్రయివేటు కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువగా రాయలసీమ జిల్లాలకు, ప్రకాశం, గుంటూరుజిల్లాల వైపు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో బస్‌స్టేషన్‌లోని రాయలసీమ వైపు వెళ్లే సర్వీసుల దగ్గర ఎక్కువగా తోపులాటలు చోటు చేసుకున్నాయి.ఆర్టీసి యాజమాన్యం ముందస్తుగా ప్రకటించినట్లు సర్వీసులు ప్రయాణికుల సంఖ్యకనుగుణంగా లేకపోవడంతో గంటల తరబడి బస్‌స్టేషన్‌లోనే నిరీక్షించక తప్పలేదు. మరొక వైపున ఆర్టీసి బస్‌స్టేషన్‌లో తినే తినుబండారాల దగ్గర నుంచి (మిగతా 2లో)

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

... వార్త 5లో

గిరిజన ప్రాంతాల్లో 'ఆరోగ్య రథాల' సేవలు

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

మైనింగ్ అధికంగా జరిగే అరకు, పాడేరు ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలందించడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యాలయం తాడిగడపలో ఆరోగ్య రథం వాహనాలను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్ కింద పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు బస్సులు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. 2017లో ఎపిఎండిసి ఆధ్వర్యంలో రూ.17 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆరోగ్య రథాలను తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే ఏపీఎండీసీ ద్వారా ఆరోగ్య సేవలు, విద్యాలయాలు, ఇతర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పుడు కోటి రూపాయల వ్యయంతో పూర్తి సాంకేతికత కలిగిన రెండు వాహనాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామన్నారు. వీటి ద్వారా ఆరోగ్య సేవలతో పాటు హెల్త్ చెకప్, కార్డియో, రక్త పరీక్షలు, ఈసీజీ తదితర సేవలు అందించటం జరుగుతుందన్నారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీమ్‌ను నాశనం చేసారన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులను దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ కనీసం ప్రజల ఆరోగ్యంపై పెట్టిన దాఖలాలు లేకుండా పోయాయన్నారు. భవిష్యత్తులో ఎక్కడ అవసరం ఉన్నా ఈ సేవలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. తొలుత ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి రెండు ఆరోగ్య రథం వాహనాలను జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ వాహనంలో ఒక డాక్టర్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, డీఈవో, డ్రైవర్ మరియు ఫార్మసిస్ట్ ఉంటారు. వీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు నెలలో 24 రోజుల పాటు ఆయా గ్రామాల్లో ఆరోగ్య సేవలు ప్రజలకు అందించనున్నారు.

వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మొదటిపేజీ తరువాయి

'బరి' గీస్తున్నారు...

నియోజకవర్గంలోని పమిడిముక్కల, పామర్రు, మొవ్వ మండలం బట్లపెనుమర్రు, పెడసనగల్లు, ఘంటసాలు మండలంలోని కొడాలి, లంకపల్లి, మోపిదేవి మండలంలోని విజయవాడ నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే రోడ్డు వద్ద బరులు సిద్ధం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో పొక్లెయిన్లు, రోలర్లతో వ్యవసాయ భూములను చదును చేస్తున్నారు.

తెరవెనుక రాజకీయం

కోడి పందేలు, జూద క్రీడల నిర్వహణలో తెరవెనుక రాజకీయం నడుస్తోంది. సంక్రాంతికి కోడి పందేలు, జూద క్రీడలు కోసులు నిర్వహకులకు కాసులు రాలుస్తాయి. ఆయా ప్రాంతాల్లో నిర్వహకులు వాటాలను ముందుగా నిర్ణయించుకుంటున్నారు. కొన్ని చోట్ల నిర్వహకులు అధికార పార్టీకి చెందిన నియోజకవర్గ స్థాయి నేతల సిఫార్సులను తీసుకుంటున్నారు. సిఫార్సులను ఆధారంగా చేసుకుని పోలీసులు సైతం చివరి మూడు రోజులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. నాలుగో రోజు నిర్వహకులు సూచించిన వారిపై కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఈ ఏడాది దీనికి మినహాయింపు ఉండదనే చర్చసాగుతోంది.

తిరువూరులోని ముత్తగూడెం సరిహద్దున ఉన్న మామిడి తోటలో కోడిపందేలకు సిద్ధం చేసిన బరి

ఆదేశాలు బేఖాతరు

ప్రజాశక్తి-తిరువూరు: కోడిపందేల బరులపై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని చెప్పిన ఆర్డీవో ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారు. ఎస్ఐ సిబ్బందితో కలిసి గురువారం తిరువూరు మండలంలోని అక్కపాలెంలో, ముత్తగూడెం సరిహద్దున ఉన్న తిరువూరు రెవెన్యూలోని మామిడి తోటల్లో పందెం బరులను గుర్తించి పందేలు వేయటానికి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ రాళ్లను పీకేయించారు. బరులను ట్రాక్టర్లతో దున్నించారు. వెంటనే పందెం రాయుళ్లు తిరిగి పందెం బరులను ఏర్పాటు చేశారు. తహశీల్దార్ పోలీసుల నుండి సమాచారం తీసుకున్నారే తప్ప కోడిపందేల బరులను తన రెవిన్యూ సిబ్బంది చేత నిలుపుదల చేయించడానికి తీసుకున్న చర్యలు నామమాత్రంగా కూడా లేవు. దీంతో తిరువూరు పట్టణంలోని మూడు ప్రాంతాల్లో, మండలంలోని మల్లెల, అక్కపాలెం గ్రామాల్లోని మామిడి తోటల్లో కోడిపందేలకు నిర్వాహకులు బరులను సిద్ధం చేశారు.

పందెం బరులు ధ్వంసం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పందెం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్న కోడి పెందేల బరులను ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు. జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జగ్గయ్యపేట సర్కిల్ పెనుగ్రంచిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గల నవాబు పేట శివారులో పందెం బరులను ఏర్పాటు చేస్తున్నారన్న సమాచారం మేరకు నగర పోలీస్ కమిషనర్ ఎస్వి రాజ శేఖరబాబు ఆదేశాల మేరకు వీటిని ధ్వంసం చేశారు. డిసిపి కె.ఎం.మహేశ్వర రాజు పర్యవేక్షణలో నందిగామ ఎసిపి ఎబిజి.తిలక్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వర్లు, పెనుగ్రంచిప్రోలు ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లి బరులను ట్రాక్టర్‌తో దున్నించారు. పెనుగంచిప్రోలు తహశీల్దారు కలిసి ఆయా ప్రాంతాలను ముందుగా పరిశీలించి బరుల యజమానులకు, నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. గ్రామాల్లో కోడి పందేలు, గుండాట, అసభ్యకర నృత్యాలు, మరే ఇతర జూద క్రీడలు నిర్వహించకూడదని, పాల్గొనకూడదని హెచ్చరించారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న, ప్రోత్సహించిన లేదా నిర్వహించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

డీసిల్టింగ్ ప్రక్రియ మొదలుపెట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: డీసిల్టింగ్ ప్రక్రియను వెంటనే మొదలు పెట్టమని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు తన పర్యటనలో భాగంగా, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఈట్ స్ట్రీట్, ఏలూరు రోడ్డు, మాచవరం, ఈ ఎస్ ఐ హాస్పిటల్, క్రీస్తురాజుపురం, ఏ ఎస్ రామ రావురోడ్డు, హరిజన వాడ, లోయల కాలేజీ రోడ్డు, మధు చౌక్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు పడినప్పుడు వర్షపు నీటి నిలువలు రోడ్డు మీద నిలిచి ఉండే ప్రదేశాలను 72 ఉన్నాయని అధికారులు గుర్తించగా వాటిని నిరంతరం డీసిల్టింగ్ చేసుకుంటూ భారీ వర్షాలు పడినా, వర్షపు నీటి నిలువలు రోడ్డు మీద నిలవకుండా ఉండేటందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన ఔట్ఫాల్ట్ డ్రైన్లో కలిసే, డ్రాయింలను ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షిస్తూ డిసిల్టింగ్ చేసుకుంటూ ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఏలూరు రోడ్, మాచవరం ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ పొంగటం గమనించి వెంటనే చర్యలు తీసుకొని ఆ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్రీస్తు రాజపురం, హరిజనవాడలో ఎప్పటినుండో నిలిచి ఉన్న పాత ద్విచక్ర, 4 చక్ర వాహనాలను పోలీస్ వారి సమన్వయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్‌లో పాడైపోయిన కలవర్ట్ ను గమనించి వెంటనే మరమతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు, మధు చౌక్ సెంటర్ వద్ద గుహల ముందు డ్రైన్ నిర్మాణంను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంజనీరింగ్మరి, టౌన్ ప్లానింగ్ సమన్వయంతో రోడ్ల పైనున్న నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, సత్యకుమారి పాల్గొన్నారు.

కిటకిట

టిఫిన్, భోజనం, మంచినీళ్ల బాటిల్స్ ప్రతి ఒక్కటీ అదనపు ధరలతో ప్రయాణికుల జేబులకు చిల్లుపడినట్లేనని అనేక మంది వ్యక్తం చేశారు. స్టేషన్‌లో ఉన్న హెూటల్స్ అధిక రేట్ల అమలు చేస్తున్నా...వాటిని నియంత్రించే నాధుడే లేడని సగటు ప్రయాణికుడు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అదేమంటే గుడ్ విల్ దగ్గర నుంచి రెంట్లు మొత్తం అధిక మొత్తంలో ఆర్టీసీకి చెల్లించి తక్కువ ధరలకు నిర్వహించడం కష్టమని ఆయా హెూటల్స్ యాజమాన్యం బహటంగానే వ్యక్తం చేస్తున్నారు. కనీసంగా బిస్కెట్ ప్యాకెట్ కొనాలన్నా ఎంఆర్‌పికి ఎంతోకొంత అదనం వసూలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా...ఆర్టీసి అందుబాటులో లేదని ప్రయివేటు ట్రావెల్స్ కోసం రోడ్డుపైకి వెళ్లినా ఫలితం లేకుండా పోతోంది. డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇక్కడ నుంచి హైదరబాద్‌కు రూ. 450 ఆర్టీసి వసూలు చేస్తుంటే...కార్ ట్రావెల్స్ వారు ఏకంగా రూ. 700 వరకు వసూలు చేస్తున్నారు. అలాగే ప్రయివేటు ట్రావెల్స్ యాజమాన్యం కూడా డబల్ చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇల్లు, ఒళ్లు గుల్ల అన్నట్లుగా ప్రయాణాల ఖర్చు తయారయింది. అబ్బో ఈ ఛార్జీలు ఏమిటీ అనేస్తితికి ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రయాణికుల రద్దీకనుగుణంగా ఆర్టీసిని అందుబాటులో ఉంచక, అలాగే ప్రయివేటు ట్రావెల్స్, కార్ల దోపిడీని నియంత్రించే పనిని ప్రభుత్వం, అధికారులు పట్టించుకోనందున సగటు ప్రయాణికుడి అవస్థలు వర్ణనాతీతంగా తయారయింది. మరొక వైపున ఆర్టీసి బస్‌స్టేషన్ ఏరియా మొత్తం జనసందోహంతో పాటు వాహనాల రద్దీ పెరిగిపోయి అడుగడుగునా ట్రాఫిక్ స్తంబించిపోతోంది. బస్‌స్టేషన్‌కు సుదూరంగా ఉంచాల్సిన ట్రావెల్స్, కార్లను అతి సమీపంలోనే నడిరోడ్డుపై పార్కింగ్‌చేస్తూ, బస్‌స్టేషన్‌లోకి ప్రవేశించి, ప్రయాణికులను రప్పించుకుంటూ ప్రయివేటు వాహనాల దందా నడుస్తుంది. ఇదేమనే నాధుడే లేకుండా పోయింది.

సిపిని కలిసిన పోలీసు సిబ్బంది

ప్రజాశక్తి-విజయవాడ: నూతన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సిబ్బందికి కల్పించిన ప్రమోషన్లలో భాగంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హత ఆధారంగా ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లను అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా, ముగ్గురు కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ కల్పించి బదిలీ చేశారు. ఈనేపథ్యంలో వీరంతా సిపిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగా నూతన భాధ్యతలు స్వీకరించారు. నూతన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు పి.సత్యనారాయణ, జె.ప్రమీలా రాణి, పి.వరలక్ష్మి, అలాగే నూతన హెడ్ కానిస్టేబుళ్లుగా డి.నాగ సురేష్, పి.ప్రసన్న, ఎం.సురేష్ ప్రమోషన్ పొందారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఇంటూరి ఆరోగ్యం** భర్త: ఇంటూరి సుందరరావు, వయస్సు: 27 సం॥, నివాసం:తూర్పుబజారు, పెనుగంచిప్రోలు గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి:కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్ ॥డి॥, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామపంచాయితీ లిమిట్స్‌లో వుండబడిన పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్.యస్.నెం.446/2బి, దాఖలా య.1.38సెంట్లు పూరా భూమిని ప్లాట్స్ వారిగావిభజించగా,ప్లాన్‌దాఖలా,ప్లాట్ నెం.16 దాఖలా విస్తీర్ణము:య.0.03 సెంట్లు 037చ॥లిం. (లేక) చ॥గ॥ 146.99లు ఖాళీ నివేశన స్థలం,కట్టడములు ఏమి లేవు.**డాక్యుమెంట్ నెం.352/2020** ఈ ఆస్థి డోర్ నెం.7-197రు కు సమీపంలో గల స్థిరాస్థినకు హద్దులు:**తూర్పు**:అ28లు,ఈనెంబరులో రాకపోకల నిమిత్తం నాచే వదలబడిన లిం.25లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణము**:అ.47లు, ప్లాట్ నెం.17దాఖలా స్థలం, **పడమర** : అ28లు జవాజి కృష్ణారావు, వి.ప్రియాంక గార్ల భూమి, **ఉత్తరం** :అ47.6లు ప్లాట్ నెం.15దాఖలా స్థలం.

జి.హరేందర్ రెడ్డి,అడ్వకేట్
ఖమ్మం, సెల్ :9848022542

CHANGE OF NAME

I, **SHIJI JOHN (Passport/Adhaar), (New Name)**, W/o.Chittibabu Thananki. Resident of 1-24, Marlapalem, Chatrai Mandal, Eluru District, Andhra Pradesh, India. Postal Pin: 521214. Previously called as **(Old Name) Shiji, Shiji Thananki, Shiji Chittibabu Thananki** (Baby/Husband Passport), now changed to **SHIJI JOHN**. Hence forth I will be called as **SHIJI JOHN**,for all purposes.

CHANGE OF NAME

I, AAYESHA, W/O. MOHAMMAD AMEER BASHA (old name) Flat No.203, Block No.2, Apple Residency, Paidaiah street, Back side of the Gateway Hotel, Labbipet, Vijayawada, NTR District, Andhra Pradesh-521225 My Name has been changed to **MOHAMMAD AAYESHA, W/O. MOHAMMAD AMEER BASHA (New name)**.Hereafter my name is known as **MOHAMMAD AAYESHA, W/O. MOHAMMAD AMEER BASHA.**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE, PRAKASAM DISTRICT
Arbitration Claim Petition No. 100 / 2021

Between :
M/s. Shriram Chits (P) Limited, Chirala Branch, Rep. by its Branch Manager / Foreman cum Legal Authorized Holder - Disputant

And

Kaza Venkata Ramana
& 3 Others - Opponents

1st Opponent is **Kaza Venkata Ramana,** S/o. **Mallikarjuna Rao,** aged about years, Business, and residing at Door.No.6-13-2, Gunnabattula Aachaiah, Gollapalem Gattu, Vijayawada, Krishna District.
2nd Opponent is **Thummathati Ramaiah,** S/o. **Ramanaiah,** Residing at years, employee, and residing at Jatla Konduru, Manubolu, Bandepalli, S.P.S.R., Nellore District.
3rd Opponent is **Parupudi Jaya Babu,** S/o. **Sambasiva Rao,** aged about years, Employee and residing at D.No.172J, Opp. Railway Ground, Satyanarayanapuram, Vijayawada, Krishna District.
4th Opponent is **Kaza Venkata Durga,** W/o. **Kaza Venkata Ramana,** aged about years, business, and residing at Door.No.6-13-2, Gunnabattula Aachaiah, Gollapalem Gattu, Vijayawada, Krishna District.

whereas the above named disputant has instituted a claim for Recovery of **Rs.2,87,400/- (Rupees Two Lakhs Eighty Seven Thousand and Four Hundred Only)** against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 21.01.2025at O/o Deputy Registrar Of Chits, Ongole ,10.30 A.M. in the MORNING, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

CHANGE OF NAME

I, Vippagunta Kalyana Lakshmi ,wife of Lakamsani Srinivasa Rao,and resident of 10-265,last lane,near SLR Pratibha model degree college,Sai Raghava Estates, Tiruvuru, NTR district, Andhra Pradesh, hereby declare that my name, previously recorded as Lakamsani Kalyana Laxmi in my daughter's passport and birth certificate, has been officially changed to Vippagunta Kalyana Lakshmi in her Birth Certificate. Henceforth, I shall be known and referred to as Vippagunta Kalyana Lakshmi for all official purposes.

జగ్గయ్యపేట పురపాలక సంఘం

Roc.No. 832/2022/A1) తేది.10-01-2025.

బహిరంగ వేలం ప్రకటన

జగ్గయ్యపేట పురపాలక సంఘంనకు చెందిన IDSMT మునిసిపల్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.24 సెకండ్ ఫ్లోర్ (RCC) ది.31.08.2024 నాటి షాపు లీజును రద్దు పరచిన CR.No. 305 ను మరియు డ్వాక్రా షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం. 04,07. ది.31.07.2024 నాటి షాపు లీజును రద్దు పరశిన CR.No.385 ననుసరించి బహిరంగ వేలము ద్వారా నిబంధనలు ననుసరించి లీజుకు ఇచ్చు నిమిత్తం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో కమిషనర్ గారిచే ది: 20-01-2025న ఉదయం 11 గంటలకు వేలము పాట నిర్వహించబడునని తెలియచేయడమైనది.

బహిరంగ వేలములో పాల్గొను వారు ఈ దిగున నిబంధనలకు లోబడి పాల్గొనవలెను.

వ.నెం	వేలము పాట వివరములు	వేలం ధరావత్తు	సాల్వెన్సీ విలువ
1	2	3	4
1.	IDSMT మునిసిపల్ కాంప్లెక్స్ నందలి షాపు నెం24. (సెకండ్ ఫ్లోర్)	రూ. 1,00,000/-	రూ.3,00,000/- మరియు 15 సం.ల ఇ.సి. దాఖలు పరచవలెను.
2.	డ్వాక్రా షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం04.	రూ. 35,000/-	రూ.2,00,000/- మరియు 15సం.ల ఇ.సి. దాఖలు పరచవలెను.
3.	డ్వాక్రా షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం07.	రూ. 35,000/-	రూ.2,00,000/- మరియు 15సం.ల ఇ.సి. దాఖలు పరచవలెను.

సదరు వేలం నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, రద్దు పరచుటకు గాని మరియు తిరస్కరించుటకు గాని కమిషనర్, జగ్గయ్యపేట పురపాలక సంఘము వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి/రెవెన్యూ ఇన్స్పెక్టరు వార్లను కార్యాలయ పని వేళల యందు సంప్రదింపులు జరపవసినదిగా తెలియచేయుడమైనది.

**సం/- కమిషనరు,
జగ్గయ్యపేట పురపాలక సంఘం.**

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-కంకిపాడు : పోరంకిలోని బీజేఆర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలలో భాగంగా పిల్లలకు తల్లులకు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై ఐసిడిఎస్ కంకిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ బేబీ సుకన్య పాల్గొని అవగాహన కల్పించారు. అనంతరం సంక్రాంతి పండగ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ జి. విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా కొడాలి సుబ్బారావు జ్ఞాపకార్థంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్, దుస్తులు కేవీపీ ఈగిల్స్ టీం కి కొడాలి వరప్రసాద్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండలం ఎస్ సెల్ ప్రధాన కార్యదర్శి కొడాలి రాజేష్, మన్నే బుల్లి బాబు, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి మన్నే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని నందమూరు సచివాలయంలో నూతనంగా అధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ ఇ సత్యకుమార్ శుక్రవారం తెలిపారు. మండలంలోని ప్రజలు నూతన అధార్ కార్డ్ కావలసిన వారికి, అధార్ కార్డ్ లో మార్పులు చేసుకోవడం కోసం కార్యాలయం పని వేళలలో వచ్చి వినియోగించుకావాలని ఎంపిడిఓ కోరారు.

విరాళం అందజేత

నగదు అందజేస్తున్న సుధీర్

ప్రజాశక్తి- గన్నవరం : శ్రీ కాశీ విశాలాక్షి అన్నపూర్ణ దేవి సహిత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంకు ఫిక్సిడ్ డిపాజిట్ నిమిత్తం కొమ్మరాజు సుధీర్ ,రామ రజిత దంపతులు 50,000 రూపాయలు విరాళం శుక్రవారం సమర్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఆలయంలో కార్యక్రమాల నిర్వహణ దాతల సహకారం అవసరమని చెప్పారు.

సమస్యల పరిష్కారానికి ఎల్ఐసి పెన్షనర్ల వినతి

వినతిపత్రం అందిస్తున్న పెన్షనర్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎల్ఐసి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మచిలీపట్నం ఎల్.ఐ.సి. డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.కృష్ణ, బి. హెచ్.వి.ఎల్. రాధాకష్ణమూర్తి లు మాట్లాడుతూ సర్వీసులో వున్న ఉద్యోగులు వేతన సవరణ చేసినప్పుడు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ పెన్షనర్లకు కూడ పెన్షన్ పెంపుదల ఇవ్వాలనీ, నానాటికి పెరుగుతున్న వైద్య ఖర్చులను దష్టిలో వుంచుకొని పెన్షనర్లను ప్రతి నెలా నగదు మెడికల్ బెనిఫిట్ సదుపాయం కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఐ సి ఇ యుడివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.సుధాకర్, జి.కిశోర్ కుమార్, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు ఉమా మహేశ్వ రరావు, ఎల్.ఐ.సి. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నాయకులు కె.రాజారావు లు సంఘీభావం తెలిపారు. ధర్నా అనంతరం ఎల్ఐసి మచిలీపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర బాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా లో పి.వి.శ్రీనివాసరావు, సి.హెచ్, బ్రహ్మయ్య, ఎన్. పాత్రుడు శ్రీ పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకూ సాగు నీరందించాలి

మాట్లాడుతున్న దిలీప్ కుమార్

ప్రజాశక్తి.చల్లపల్లి : సాగునీటి కోసం రైతులు ఇబ్బందులు పడకుండా సమన్వయంతో పనిచేస్తూ కాలువ చివరి భూముల వరకూ సాగునీరందించటమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని చల్లపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ కోరారు. స్థానిక జలవనరులశాఖ కార్యాలయంలో చల్లపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా డీసీ చైర్మన్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నీటిసంఘాల ఎన్నికలు నిర్వహించటం ద్వారా సాగునీటి రంగానికి ప్రాధాన్యతను కల్పించిందన్నారు. ఇరిగేషన్, డ్రైనేజీ శాఖలను సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నీటిసంఘాలు కషిచేయాలన్నారు. నీటిసంఘాల ప్రతినిధులు, అధికారులు ఇటీవల సాగునీటిసంఘాల వారీగా కాలువలపై పర్యటించి చేపట్టాల్సిన పనులను గుర్తించగా ఆయా మరమ్మత్తుల గురించి సమావేశంలో చర్చించి ప్రణాళిక రూపొందించారు. చల్లపల్లి డీసీలోని 11 సంఘాల పరిధిలో 35 పనులు రూ.12.30కోట్లతో చేపట్టాలని అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. ఇరిగేషన్ డీఈ పి.వెంకటేశ్వరరావు, ఏఈలు వి.రామ్ కుమార్, పి. రవితేజ, డ్రైనేజీ శాఖ చల్లపల్లి డీఈ జె.బాబూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు లయన్స్ మెల్విన్ జోన్స్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో 3 రోజులు అన్నా క్యాంటీన్‌లలో పేదలకు భోజనాలను అందజేస్తున్నట్లు లయన్స్‌క్లబ్ ప్రగతి అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్కు సమీపంలోని అన్నా క్యాంటీన్‌లో జిల్లా లయన్స్ అదనపు కార్యదర్శి సనకా సుబ్బారావు వితరణతో భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, కార్యదర్శి అన్నే నవీన్, సభ్యులు వీరశేఖర్ పాల్గొన్నారు.

వైసిపి నాయకులకు పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం : కూటమి ప్రభుత్వం గడిచిన ఏడు నెలలు కాలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపటమే వారికి టైమ్ సరిపోయిందని గన్నవరం జడ్పీటీసీ ఎలిజబెత్ రాణి విమర్శించారు. శుక్రవారం విజయవాడ జిల్లా జైలు నుండి వైస్సార్సీపీ నాయకులు 11 మంది విడుదలైన సందర్భంగా వారిని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా రెడ్ బుక్ డైరీ పాలన సాగుతున్నాట్లు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మేచినేని బాబు, తెంపల్లి సర్పంచ్ కొలుసు శిరీష, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల మినీ గోకులం షెడ్లు ప్రారంభం

కోడూరు మండలంలో షెడ్లు ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-కోడూరు : పాడిరైతుల సంక్షేమాభివద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కోడూరు మండల పరిధిలోని హరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలి వెంకట్రామ్, పిసి చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సుధా ప్రవీణ్, గ్రామ సర్పంచ్ వెర్రి పావని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం పాపవినాశనంలో ఉపాధి పథకం నిధులతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేద పశు పోషకులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు రూ.4.65 లక్షలతో 241 గోకులం షెడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : పాడి రైతుల సంక్షేమం, అభివద్ధి కోసం మినీ గోకులం పథకం ప్రభుత్వం ప్రతి షాత్మకంగా అమలుచేస్తుందని జిల్లా డ్వామా పీడీ ఎన్వి శివప్రసాద్ అన్నారు. గండి గుంటలో మినీ గోకులం షెడ్డును శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ మండలంలో 33 గోకులం షెడ్లు మంజూరయ్యాయని, అంచనా విలువ రూ. 69. 60,000 గా తెలిపారు. ఎంపీడీవో శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోల్లు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పథకంలో 2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్ ను డిసి చైర్మన్ పోతన స్వామి శుక్రవారం ప్రారంభించారు. నాయకులు బాసంశెట్టి శ్రీను, బత్తిన వీరబాబు, ప్రత్తిపాటి శ్రీను, చెడేపూడి ఏడుకొండలు, కునపరెడ్డి పాండురంగారావు, అల్లు బాల, పూల నాగరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : చేపల చెరువుకు కాపలా ఉంటున్న ఒడిశాకు చెందిన ధవ(25)అనే యువకుడు విద్యుదాఘాతంతో మతిచెందాడు. మచిలీపట్నం మండలం పెదపట్నం గ్రామంలో సత్యనారాయణకు చెందిన చెరువులపై గత కొంతకాలంగా ధవ కాపలా ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం చెరువు దగ్గర మోటారు స్విచ్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. ప్రమాదం జరిగిన వెంటనే ధవను స్థానికులు ఆసుపత్రికి తరలించగా మార్గమధ్య మతి చెందాడు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కబడ్డీ, నృత్య పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : సంక్రాంతిని పురస్కరించుకొని శనివారం అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో కబడ్డీ, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు ఎర్రంశెట్టి సుబ్బారావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని, పదవ తరగతి లోపు చదివే బాల బాలికలకు వేరువేరుగా కబడ్డీ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు 95 336 2 99 99, 98 488 50 769 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : సంవత్సరం అంతా ప్రతిరోజు కష్టపడి పంచాయతీ విధులను శుభ్రం చేసే పారిశుద్ధ్య సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు ఆధ్వర్యంలో సిబ్బంది మొత్తానికి శుక్రవారం నూతన వస్త్రాలు బహుకరించారు. పంచాయతీ సిబ్బంది సాంబశివరావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

హరితహారంతో శారీరక, మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి-కోడూరు : హరితహారం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని కోడూరు మండల ఎంపీడీవో సుధా ప్రవీణ్ అన్నారు. శుక్రవారం కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి వెంబడి కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నా షైనీ, కార్యదర్శి బండే శేషగిరిరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతిఒక్కరు హరిత హారం కార్యక్రమాలను చేపట్టాలని పిలుపుని చ్చారు. జడ్పిటిసి యాదవరెడ్డి సత్య నారాయణ, విద్యుత్ శాఖ డిఈఈ నడకుదిటి సుబ్రహ్మణ్యం, ఏపీవో రవి కుమార్, మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావు ఇంకొల్లు మురళి సచివాల యాల సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కుమారి అన్నారు. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులను సంఘిటితం చేసేందుకు రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక ఎన్జీవోస్ అసోసియేషన్‌లో మహిళా ఉద్యోగులతో సమావేశ ం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ నిర్మలాకుమారి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల సాధనకు మహిళలతో మండల పరిధిలోని కమిటీలు ఏర్పాటు చేయాలని, వారినుండి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని తద్వారా మహిళల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పి.మాధవి మరియు ఆలిండియా ఉమెన్ ఎంప్లాయిస్ కో కన్వీనర్ రాజ్య లక్ష్మి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వుల్లి. క్రష్ణ, కష్ణా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకూరి శ్రీనివాస్ ఎం.వెంకటేశ్వరావు లు మాట్లాడిన. ఈ కార్యక్రమంలో ఎ.వి.రమణ,రాష్ట్ర మహిళా శాఖ కో కన్వీనర్ కె.గౌరి, రజనీ, జాస్మిన్, రమాదేవి , అనిత మరియు అన్ని శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ సిఐకు ఫిర్యాదు చేస్తున్న రజక సంఘం నాయకులు

రజకులను దూషించిన వారిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - భవానీపురం : రజక అభ్యుదయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఓ ఛానల్ డిబేట్లో చిట్టిబాబు రజకులను కించపరుస్తూ మాట్లాడిన విషయంపై రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదనరావు అధ్యక్షతన ఈనెల 8వ తేదీన మీడియా సమావేశం పెట్టి 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే కేసు ఫైల్ చేస్తామని చెప్పడం జరిగింది. 24 గంటలు గడిచినా స్పందించకపోవటం శుక్రవారం రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదనరావు, రజక అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో భవానీపురం పోలీస్ స్టేషన్ సిఐ ఉమామహేశ్వరరావుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సిఐ స్పందిస్తూ దీనిపై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు దావులూరి శ్రీనివాసరావు, చర్ల మల్లేశ్వరరావు, కోలవెన్ను మురళి, ఆవులు మంద వీరబాబు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - మైలవరం : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, పిండి వంటలు, బొమ్మల కొలువు, మన సంస్కతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చిన్నారుల వేషధారణలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఎల్.బాలు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఎన్నటికీ విడువకూడదన్నారు. మంచి క్రమశిక్షణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎంత ఎదిగిన జన్మనిచ్చిన తల్లిదండ్రులను, గురువులను పూజించాలన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున్, ప్రిన్సిపాల్ రావూరి మధు, ఉపాధ్యాయులు ఎంఇఒ బాలును ఘనంగా సన్మానించారు. సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఐద్వా ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి - తిరువూరు : అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో తిరువూరు జగన్నాథపురం కాలనీలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళలకు ముగ్గుల పోటీలు, బకెట్లో బాల్లు వేయటం, లెమన్ అండ్ స్పూన్ తదితర ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాంప్రదాయ పండుగల్లో ముఖ్యమైన పండగ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో జరుపు కుంటారని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎం.హరి కృష్ణ అన్నారు. ముగ్గుల పోటీలను కౌన్సిలర్ జీడిమళ్ల సత్యవతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి ఎం.లక్ష్మి, యుటిఎఫ్ నాయకురాలు ఇవి భరతకుమారి, ఉషారాణి, రమాదేవి, మహిళా పోలీస్ విజయ లక్ష్మి, మహిళా సంఘం బాధ్యులు ఎస్. లత, కుమారి, కె.అరుణ, జెవివి సభ్యులు తోట సత్యనారాయణ పాల్గొన్నారు.

దుర్గగుడి ఉద్యోగి సురేంద్ర మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగిగా పనిచేస్తున్న సురేంద్ర (43) అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే గుణదలలో నివాసం ఉంటూ దుర్గగుడిలో సుమారు 15 సంవత్సరాలుగా దుర్గగుడిలో పనిచేస్తున్నారు. రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సురేంద్ర శుక్రవారం ఉదయం అనారోగ్య సమస్యలతో మృతిచెందినట్లు దుర్గగుడి అధికారులు తెలిపారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సురేంద్ర మృతి పట్ల పలువురు దేవస్థానం ఉద్యోగులు సంతాపాన్ని తెలిపారు.

రైల్వే లైన్ బాధిత రైతులకు

2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారమివ్వాలి

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో నరసింహారావుపాలెం చెన్నారావు పాలెం అల్లూరు పెద్దాపురం గ్రామాల్లో రైల్వేలైన్ భూములను రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. రైతు సంఘ నాయకులతో రైల్వేలైన్ వల్ల భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఖరీదైన భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం చాలా ఇబ్బందులు గురవుతున్నామని ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం నాయకులతో అన్నారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ తమ సమస్య పరిష్కారం కోసం రైతులందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దాం అని రైతులతో అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజినేయులు మాట్లాడుతూ ప్రభుత్వం అమరావతి రైల్వేలైన్ కింద భూములను తీసుకొనేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎర్రుపాలెం నుండి వీరులపాడు మండలం గూడెమాధవరం తిమ్మాపురం చెన్నారావు పాలెం రంగాపురం జుజ్జూరు

రైతుల భూములు పరిశీలిస్తున్న నాయకులు

నరసరావుపాలెం కంచికచర్ల మండలం గొట్టముక్కల పరిటాల కొత్తపేట దాములూరు పరిధిలో సుమారు రెండు వందల ఎకరాలు సాగు భూములను తీసుకున్నందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వం తీసుకునే భూములు రైతులకు అభయ ఆధారంగా ఉన్నాయన్నారు. ఆ భూములు పైన ఆధారపడిన వ్యవసాయ కార్మికులు పేదలకు ఉపాధి సౌకర్యాలు కల్పించాలని రైల్వే లైన్ కింద భూములు కోల్పోతున్న కుటుంబాల వారికి ఉద్యోగము ఇవ్వాలని రైల్వే అండర్ పాసులు నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, మండల కమిటీ సభ్యులు లాల్ అహ్మద్, ప్రజాశక్తి బాధ్యులు మండూరి శ్రీనివాసరావు, రైతులు పత్తిపాటి. మల్లేశ్వరావు, దాములూరి సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వమే మా నష్టం భరించాలి : దాములూరు సుధాకర్, రైతు, చెన్నారపాలెం

'ఖరీదైన మా భూములు ఎకరం రూ.60 నుంచి 70 లక్షల రూపాయలు విలువ ఉన్నాయి. ఆ భూములను అభివృద్ధి పేరుతో తక్కువ ధరకు అన్యాయంగా ప్రభుత్వం తీసుకుంటుంది. మాకు వచ్చే నష్టాన్ని ప్రభుత్వమే భరించాలి. లేకుంటే మేము ఇబ్బందుల పాలై నష్టపోవాల్సి వస్తుంది.

ఉరుసు మహోత్సవంలో సిపి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణంలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 మహోత్సవంలో విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం పోలీస్ శాఖ తరపున చాదర్ సమర్పించడం సాంప్రదాయం ప్రకారం ఉరుసు మహోత్సవాల్లో బాబాకు ప్రత్యేక చాదర్ నుసమర్పించారు. ముందుగా ఉరుసు మహోత్సవ కమిటీ సభ్యులు కమిషనర్‌ను గుర్రం బండిలో మేడ తాళాలతో ఊరేగింపుగా స్వాగతం పలికారు. అల్తాఫ్ బాబా ఇస్లాం సంప్రదాయం ప్రకారం కమిషనర్, ఎడిసిపిలను సన్మానించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉరుసు మహోత్సవంలో పాల్గొనడం సంతోషకరమని, కుల మతాలకు అతీతంగా భక్తులు బాబా వారిని సందర్శించటం మత సామరస్యానికి చిహ్నమని తెలిపారు. గంధం సమర్పించే సమయంలో యాత్రికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బందోబస్తు

ఉత్సవంలో భాగంగా భోజనం వడ్డిస్తున్న సిపి రాజశేఖర్

నిర్వహించాలని, అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిపి రామకృష్ణ, వెస్ట్ జోన్ ఎసిపి దుర్గారావు, ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్, ఇతర పోలీసు అధికారులు, ముస్లిం మత పెద్దలు ముక్తార్ అలీ, యూనిస్, పాల్గొన్నారు. కొండపల్లి పట్టణంలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 మహోత్సవంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అల్తాఫ్ బాబా అయన్ను ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఘనంగా సన్మానించారు. ఆర్ఐ ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అప్పారావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు తదితరులు

ఏకాదశి వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల వెంకటేశ్వర స్వామి వారి యొక్క దేవస్థానంనకు వేలాదిమంది భక్తులు విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు క్యూలైన్ల ద్వారా ఆలయంలోనికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏసీపీ దుర్గారావు తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

షాదీఖానా, బరియల్ గ్రౌండ్ పరిశీలన

విజయవాడ : విజయవాడ నగరంలోని విద్యాధరపురంలో గల షాది ఖానా, బరియల్ గ్రౌండ్ ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, వక్ఫ్‌బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖాదిర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు గల సాధ్య, అసాధ్యాలను పరిశీలించామన్నారు. విద్యాధరపురంలోని ఎన్‌టిఎస్ నెంబర్ 128లో గల 6.90 ఎకరాల, 3.00 సెంట్లలో గల భూమిని ముస్లిమ్స్ శ్మశాన వాటికకు కేటాయించి ఉందన్నారు. మిగతా భూమి 3 ఎకరాల 90 సెంట్స్ భూమిని అభివృద్ధి కోసం వినియోగించాలని గెజిట్లో నమోదయ్యిందన్నారు. ఈ స్థల అభివృద్ధికి త్వరలో పనులు చేపడతామని తెలిపారు.

ఉత్సాహంగా బొమ్మల కొలువులు

ప్రజాశక్తి - విజయవాడ : శుక్రవారం నాడు బాలోత్సవ భవన్లో సాయంకాలం 4 గంటల నుండి ఫోరమ్ ఫర్ ఆర్టిస్టు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం వారు సంయుక్తంగా బిర్లా ఓపెన్ మైండ్స్ వారి సౌజన్యంతో సంక్రాంతి బొమ్మల కొలువుల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. మూడు ప్రదర్శనలకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ జ్ఞాపికలు ఇవ్వటంతో పాటు, పిల్లలకు భోగిపళ్ళు, సందె గొబ్బెమ్మలు ఉత్సవంగా నిర్వహించారు. వక్తలుగా డా. గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వేమూరి సత్యవతి గార్లు పండుగ విశేషాలు, బొమ్మల కొలువు పెట్టటంతో ప్రత్యేకతలను వివరించారు. ముఖ్య అతిథిగా పి.తేజస్వి, చైర్ పర్సన్, రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి విచ్చేసి పండుగ సంస్కృతులను చెదరిపోకుండా కాపాడుకోవటం మన కర్తవ్యమని, తాను తప్పక అందరితో కలిసి మన తెలుగువారంతా ఒకే

బొమ్మల కొలువు ఏర్పాటు చేసిన దృశ్యం

కుటుంబంగా విలువలను, సంప్రదాయాలను కాపాడుకుందామని తెలిపారు. ఎంబివికె నిర్వాహకురాలు కె.స్వరూపరాణి, పి. విజయ, ఫోరం ఫర్ ఆర్టిస్టు ఎ.సునీల్ కుమార్, ఎ.సంధ్యారాణి, ఎ.గిరిధర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్జీలుగా సెయింట్ జాన్సస్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి, హనుమకొండ సరోజిని, డాక్టర్ ఝాన్సీ వ్యవహరించారు.

గ్రీవెన్స్‌లో సమస్యలకు సత్వర పరిష్కారం

విజయవాడ : గ్రీవెన్స్ డేలో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామనిఎపి సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ అర్జీదారులకు తెలిపారు. శుక్రవారం తుళ్లూరులోని సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు, రైతు కూలీలు పాల్గొని వారి ఫిర్యాదులను కమిషనర్‌కు అందజేశారు. ఎపి సిఆర్‌డిఎలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అదనపు కమిషనర్ వారి దృష్టికి వచ్చిన సమస్యల్లో అధిక శాతం అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ వారు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని అదనపు కమిషనర్ సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రాజధాని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అమరావతిలో భూమి వ్యవహారాలు 45, ప్రణాళికా విభాగం 3, సామాజిక అభివృద్ధి 2, డెవలప్మెంట్ ప్రమోషన్స్ 2, ల్యాండ్ స్కేప్ అండ్ పర్యావరణం 1 ఫిర్యాదు అందినట్లు తెలిపారు. గ్రీవెన్స్ డేలో మొత్తం 53 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్.భాగ్యరేఖ, కె.స్వర్ణమేరి, పి.పద్మావతి, జి.రవీందర్, ఏ.జి.చిన్నికృష్ణ, బి.సాయి శ్రీనివాస్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

22 న సామ్‌సంగ్ ఎఐ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 22 న. శామ్సంగ్ మొబైల్ ఏ ఐ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించనున్నట్లు సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి ఎం.రామ్ కుమార్ తెలిపారు. నగరంలోని శామ్‌సంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. శామ్‌సంగ్ కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఇప్పుడు, భవిష్యత్తులో మొబైల్ ఎఐ అనుభవాల కోసం మరో సారి విప్లవాత్మక ఆవిష్కరణలను తీసుకువస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఆర్‌జిఇసి కళాశాలలో యువజన దినోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని ఎస్ఆర్‌జిఇసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కరుణ కుమార్ కోరారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద ఆదేశాలు, సూక్తులు, నాయకత్వ లక్షణాల గురించి ముఖ్యఅతిథి డాక్టర్ కరుణకుమార్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వ్యాచారచన, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు, కోఆర్డినేటర్ మరియు అధ్యాపకులు డాక్టర్ షేక్ అమీనాబి, డాక్టర్ పి రవిష, బి సత్య శ్రీ, డాక్టర్ వి. రజిని, డాక్టర్ ఏ. సాయి ధాత్రి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న దృశ్యం

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలుర క్రీడా మైదానంలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన కె.ప్రత్యూష కు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు టి ఎస్ ఆర్ కే ప్రసాద్ 3 వేలు బహుమతిగా అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన ఎం.మాధవికి కెవిఆర్ కిషోర్ రెండో బహుమతి 2000 అందించారు. మూడో స్థానంలో నిలిచిన మహాలక్ష్మికి లాయర్ వెంకయ్య 1500 అందించారు. చిమట రామారావు నాలుగో బహుమతి 1000లు బి. నాగమణి అందజేశారు. మరో ఇద్దరికి 500 చొప్పున నగదు బహుమతి ఇచ్చారు. పోటీల్లో పాల్గొన్న 20 మందికి బహుమతులను కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, చందు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ముస్తాబాద్ నవభారత్ హైస్కూల్లో, చిన్న అవుటపల్లి డెంటల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సంక్రాంతి పండుగ సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె.రామరావు, ఇంటర్ మీడియేట్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10,వ తారీఖు నుండి 19,వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చిందని, కానీ కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ ఆదేశాలు ఉలగంలోకి తొక్కి ఇష్టం సారంగా ప్రత్యేక తరగతుల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రత్యేక తరగతులకు హాజరు కాని విద్యార్థిని విద్యార్థులపై ఆ యొక్క యాజమాన్యాలు ఫైన్ విధిస్తామని హాల్ టికెట్లు ఇవ్వబోమని బెదిరిస్తున్నాయని, దీనిపై విద్యాశాఖ అధికారులు విచారణ నిర్వహించి బెదిరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.ప్రేమ్ కుమార్,ఎస్.సమరం మచిలీపట్నం మండల కార్యదర్శి ప్రదీప్ కమిటీ సభ్యులు జైకర్, భాసీం తదితరులు ఉన్నారు.

డిఇఒకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : స్మార్టు మీటర్లు వద్దని, పెంచిన విద్యుత్తు చార్జీలు రద్దు చేయాలని డిమాండు చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. స్థానిక బేతవోలు కామాక్షమ్మ గుడి, కార్మిక నగర్ సెంటర్లలో జరిగిన ఈ ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ సామాన్యులపై ట్రూ అప్ చార్జీల పేరిట వేలాది రూపాయల కరెంటు బిల్లులు వసూలు చేయటం దారుణమన్నారు. స్మార్టు మీటర్లు వద్దని, అదానీతో చేసుకున్న అన్నిరకాల ఒప్పందాలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు రేపాని కొండా, చల్లా రాంబాబు, ఎల్. సురేంద్ర, ఏ. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విరాళం అందించిన దాతను సత్కరిస్తున్న దృశ్యం

ఆలయానికి రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారి నూతన రాజ గోపురం, మూలవిరాట్ విగ్రహాల నిర్మాణానికి ఘంటసాల కు చెందిన ప్రవాస భారతీయులు మూల్పూరి వెంకట్రావు-సావిత్రి దంపతులు రూ.10 లక్షల విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో రాజగోపురం నిర్మాణ దాతలు ఎన్ఆర్ఐ వెంకట్రావు-సావిత్రి దంపతులను ఆలయ ట్రస్టీలు తుమ్మల వర ప్రసాద్ , వేమూరి శివయ్య, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ తదితర ప్రముఖులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

'మా ఊరు పేరు చెప్పండి' అంటూ వినూత్న నిరసన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తమ గ్రామం ఏ పంచాయతీకి చెందుతుంది చెప్పాలని కోరుతూ శుక్రవారం పలువురు నిరసన వ్యక్తం చేశారు. గుడ్లవల్లేరు గ్రామ పక్కన మామిడి కోళ్ల రోడ్డులో సుమారుగా పది కరెంటు స్తంభాలకు లైట్లు వేయకపోవడంతో స్థానికులు లైట్లు వేయాలని కోరుతూ గుడ్లవల్లేరు పంచాయతీ ఆఫీసులో అడిగితే కవుతరం పంచాయతీ ఆఫీస్‌లో అడగమని, కవుతరం పంచాయతీ ఆఫీసులో అడిగితే గుడ్లవల్లేరు పంచాయతీ ఆఫీస్ లో అడగమని చెబుతున్నారన్నారు. నిజానికి తాముగాని, తమ ఇళ్ళు గాని, కరెంటు స్తంభాలు ఏ గ్రామానికి చెందుతాయే అనేది అధికారులు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బైండ్ల సంఘం అధ్యక్షులు నిడుమోలు పెద్ది రాజు (పోస్టల్ రాజు) నీలం జ్యోతి, కే వరలక్ష్మి , శ్యామల , పుష్పవతి, సలీం పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : మొవ్వ మండల పరిధిలోని అవురుపూడి, చిన ముత్తేవి గ్రామా లలో సంక్రాంతి, కనుమ పండుగ రోజులలో ఈనెల 14 15 తేదీలలో ఐద్వా, డివైఎఫ్ఐ, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఏపీ కౌలు రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గులు,ఆటల పోటీలను జయప్రదం చేయాలని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ పోటీలలో ముగ్గుల పోటీ, పరుగు పందెం, స్లో సైక్లింగ్, కుర్చీల ఆట తదితర పోటీలను నిర్వహిస్తారని, పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తామన్నారు. 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జనముత్తేవి శివాలయం వద్ద, 15వ తేదీ అవురు పూడి పాల కేంద్రం వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు ఆటలపూడిలో నిర్వహిస్తామన్నారు.. కావున ఆయా గ్రామాలకు చెందిన క్రీడాకారులు యువతీ యువకులు చిన్నారులు పాల్గొని ప్రతిభను కనపర్చాలని సూచించారు. ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాలను అవురుపూడి లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏనుగు శ్రీనివాసరావు(కొండ) బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు నాగులపాటి గోపి, గట్టా గోపికృష్ణ,బాబి కౌలు రైతులు ఏనుగు శ్రీనివాసరావు, వంగూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ జాన్స్' స్కూల్లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులతో ఆకటుట్టుకున్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయినీల పర్యవేక్షణలో ప్రథమ, ద్వితీయ ,తతీయ స్థానాలను పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ సాబు, డైరక్టర్ సాబూజాన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్టం పరిహారంలో అక్రమాలపై విచారణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పంట నష్టపరిహారం అక్రమాలపై శుక్రవారం వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు తోట్లవల్లూరుగ్రామ రైతులను విచారించారు. వ్యవసాయ శాఖ డిడి ఎస్. మనోహర్, ఏడి ఎన్.మణిధర్, ఏవో గీతాదేవి వ్యవసాయశాఖ కార్యాలయంలో పంట నష్ట పరిహార రికార్డులను పరిశీలించారు. కంద,మొక్కజొన్న వరి, మినుము, చెరకు పంటలకు సంబంధించి రూ. 74.86 లక్షల రూపాయలు 573 మంది రైతులకు నష్ట పరిహారం పడిందని, ఈ రైతులను విచారిస్తున్నామని ఇందులో అర్హులు అనర్హులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు.

విచారణ నిర్వహిస్తున్న దృశ్యం

కన్నుల పండువగా శ్రీకాకుళేశ్వరస్వామి దర్శనం

ప్రజాశక్తి-ఘంటసాల : ముక్కోటి పర్వదినం సందర్భంగా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళేశ్వరస్వామివారు ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శుక్రవారం తెల్లవారుఝాము 4 గంటలకే సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లపల్లి రాజా వంశీయులు యార్లగడ్డ శివరామ ప్రసాద్ కుటుంబసభ్యులు తొలి పూజకే స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు శివరామప్రసాద్ కుటుంబసభ్యులచే విశ్వక్షేన పూజ, పుణ్యాహవచనం, నవగ్రహారాధన తదితర పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ స్వామి, అమ్మవార్లకు సహస్ర నామార్చన కార్యక్రమాన్ని వైభవోపేతంగా జరిపించారు. దేవాలయం సమీపంలోని కృష్ణానదిలో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు దేవాలయ ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విజయలక్ష్మి, మండలి వెంకట్రామ్ - సాయిసుప్రియ దంపతులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీకాకుళం గ్రామస్తుల సహకారంతో దేవాలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నసమారాధన కార్యక్రమాన్ని పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. చల్లపల్లి సీఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, తుమ్మల వరలక్ష్మి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, వైస్ చైర్మన్ సగ్గన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశక్తి - వీరులుపాడు : పొలంలోని మోటారును పరిశీలిస్తూ విద్యుద్ఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతిచెందిన ఘటన మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... దాచవరం గ్రామంలో ఒక రైతు పొలంలో ఉన్న విద్యుత్ మోటారు పనిచేయకపోవడంతో వెల్లంకికి చెందిన ప్రయివేటు ఎలక్ట్రిషన్ ఎస్.పుల్లారావు సల్లూరి పుల్లారావు (46) శుక్రవారం పరిశీలించేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుద్ఘాతంతో మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. సంఘటనపై అల్లూరు సబ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వెల్లంకి గ్రామానికి చెందిన పుల్లారావు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అని మోటారును పరిశీలించేందుకు వెళ్లాడని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి వద్ద గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. రామాపురం అడ్డరోడ్ నుండి జగ్గయ్యపేట బైకుపై వెళ్తుండగా అనుమంచిపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వీరు బైకు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన గుంజ మహేష్ (23) అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు యువకులు గుంజ విజయ్ కుమార్, ఒంటిపులి నాగేంద్ర గాయ పడ్డారు. క్షతగాత్రులను 108 ద్వారా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మె హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : సమ్మె కాలపు హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తిరువూరు నగర పంచా యతీ కార్యాలయం ముందు

సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 26 నుంచి జనవరి 12 వరకు 17 రోజులు సమ్మె చేయటం ద్వారా అప్పటి ప్రభు త్వం రూ.ఆరువేలు హెల్త్ ఇన్సూరెన్స్‌ను జీతంతో కలిపి ఇచ్చారన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం రూ.24 వేలు జీతాలు తక్షణమే అమలుచేయాలని, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ రూ.75 వేలు, సహజ మరణానికి రూ.రెండు లక్షలు, మట్టి ఖర్చులు రూ.25 వేలు, యాక్సిడెంట్స్ డెత్‌కు రూ.ఏడు లక్షలు ఇవ్వాలని, డ్యూటీలో గాయాలయినా కార్మికులను అందుకోవాలని, రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, యూనిఫాం రెండు జతలు, గ్లౌజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ చాపలమడుగు నాగరాజు, మారిపోగు నాగరాజు, ఎస్.కె.అబ్దుల్ కలాం, ఎస్.బాలస్వామి, పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - మైలవరం : గణపవరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఇఇ కె.వెంకటేశ్వర్లు, ఎం.వసంతరావు ఇఇ విజయవాడ రూరల్ ఆధ్వర్యంలో అధికారులు 40 బృందాలుగా ఏర్పడి 2295 గృహ సర్వీసులు, 421 వాణిజ్య సముదాయ సర్వీసులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 245 సర్వీసులకు అదనపులోడు వాడుతున్నట్లు గుర్తించి వారికి రూ.5,58,000 జరిమానా విధించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే 9440812362, 9440812363 నెంబర్లకు సమాచారం తెలపాలన్నారు. ఈ తనిఖీల్లో మైలవరం ఏడిఏ సుధాకర్, గణపవరం ఎఇ సిహెచ్.రామ్మోహన్‌రావు, నందిగామ, జగ్గయ్యపేట ఏడిఎలు, విజయవాడ రూరల్ డివిజన్‌లోని ఎఇలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుడు మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం: దశాబ్దాల కాలంగా అనేక గ్రామాలకు సుపరిచితుడు థర్డ్ గ్రేడ్ ఆయుర్వేద, ఇంగ్లీష్ వైద్యుడు వేముల మోహన్ రావు (77) మృతి చెందారు. మోహన్‌రావు షుగర్ బిపి వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. పెద్ద కొమెర గ్రామానికి చెందిన మోహన్‌రావు 50 సంవత్సరాలుగా అమ్మిరెడ్డిగూడెం, గంగదేవరపాడు, గోసవీడు, కొత్తపల్లి, తదితర గ్రామాల్లో వైద్యమందించారు. పలువురు సంతాపం తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - వీరులపాడు : జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ డిమాండ్ చేశారు. జుజ్జుర గ్రామంలో డొక్కసీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు, మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా మధ్యాహ్న భోజనం కార్మికులపై రాజకీయ వేధింపులు చేయడం సరైంది కాదని ఆమె అన్నారు. విజయవాడ లాంటి చోట 4 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్నం భోజనం పథకం ప్రభుత్వం అక్షయ అక్షయపాత్రకి ఇవ్వడం సరైంది కాదని హెచ్చరించారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం (వీరులపాడు) మండలం నూతన కమిటీ ఏర్పాటు

మండల అధ్యక్షురాలు పి.పార్వతి, మండల కార్యదర్శి సిహెచ్.పుల్లమ్మ, మరి కొంతమంది మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, మండలం సిఐటియు కార్యదర్శి గౌస్, కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, పార్వతి, పుల్లమ్మ, సామ్రాజ్యం, గీత పాల్గొన్నారు.

సమ్మె హామీల అమలుకు మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 26 నుంచి జనవరి 12 వరకు 17 రోజులు సమ్మె చేయటం ద్వారా అప్పటి ప్రభుత్వం 6 వేలు హెల్త్ ఇన్సూరెన్స్‌ను జీతంతో కలిపి ఇచ్చారని, మిగిలిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వం స్పందించి సమ్మె కాలపు హామీల అమలుకు ముఖ్యంగా ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం 24 వేలు జీతాలు తక్షణమే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75 వేలు, సహజ మరణానికి 2 లక్షలు, మట్టి ఖర్చులు రూ.25 వేలు, యాక్సిడెంట్ డెత్‌కి 7 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.అప్పారావు సెక్రటరీ జి.సురేష్ ఉపాధ్యక్షులు దేవుళ్ళు, శ్రీను, కోశాధికారి కృష్ణ, కమిటీ సభ్యులు సింహాచలం, దుమ్ముకు రాజులు, లక్ష్మణరావు, నాగు, నవీన్, అంకరాజు, రాజు, నాగమణి, నూకరత్నం, అప్పలమ్మ, నాగలక్ష్మి, పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న కార్మికులు

రూ.కోటితో నందిగామ అభివృద్ధి : తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో పలు అభివద్ధి పనులకు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. వార్డులను అభివృద్ధి చేసేందుకు ఆరునెలల కాలంలోనే ఒక కోటి 70 లక్షలు మంచినీటి సరఫరాకు, ఒక కోటి 30 లక్షలు రోడ్లకు, కోటి రూపాయలు పారిశుధ్య పనులకు నిధులు కేటాయించినట్లు ఏపి విప్, ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో బిటి, సిసి రోడ్లు, ఆర్‌సిసి డ్రైన్లు, మంచినీటి సరఫరాకు వాల్స్, పైప్‌లైన్ల పునరుద్ధరణ వంటి సుమారు పది అభివృద్ధి పనులను జనరల్, 15వ ఆర్థిక సంఘం నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలను కూటమి నేతలు, అధికారులతో కలసి చేపట్టారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మీ జ్వాల, కమిషనర్ ఇవి రమణ బాబు, కౌన్సిలర్ లు శాకమూరు స్వర్ణ లత, దివ్య, జాన్స్, డిసి కమిటీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీ నారాయణ, నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న తంగిరాల సౌమ్య

ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

ప్రజాశక్తి - వత్సవాయి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో కామ్రేడ్ తమ్మినేని వెంకటయ్య 23వ వర్ధంతి మహాసభ ఘనంగా నిర్వహించారు. కంచర్ల నాగరాజు అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం బాదుడే బాదుడు మొదలుపెట్టిందని ఆరు నెలలు కాకముందే ప్రజలపై మోయలేని భారాలు మోపిందని 1,700 వందల కోట్ల రూపాయల ట్రూ ఆప్ చార్జీల భారాన్ని పెంచిందని అన్నారు. బీజేపీ మరోపక్క ప్రజల మధ్య మత విద్వేషాలు, రెచ్చగొట్టి మతకాలహాలు సృష్టించడానికి ప్రయత్నిస్తుందని ప్రజలందరూ ఐక్యంగా ఖండించాలని పిలుపునిచ్చారు. వెంకటయ్య ఆశయాలను మనందరం ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రాము మండల కమిటీ సభ్యులు టి.రమేష్, ఎం.చంద్రశేఖర్, కె.కొండయ్య, ఎం.సుందరరావు నాయకులు రాంబాబు, కోటేశ్వరరావు, నాగరాజు, వెంకటి, మల్లికార్జునరావు, యాదగిరి రామచంద్ర రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వెంటకయ్య వర్థంతి కార్యక్రమంలో నాయకులు

'పల్లె పండుగ' ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో రూ.2.30 లక్షలతో ఉమ్మడి వెంకటేశ్వర్లుకు చెందిన గోకులంను, షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు మారుతి నగర్‌లో రూ.25 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, సీసీ రోడ్డును కూటమి నాయకులతో కలిసి ఎంఎల్ఎ ప్రారంభించారు.

విద్యుత్ బిల్లులు దహనం

ప్రజాశక్తి - విస్సన్నపేట : పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం తాతకుంట్ల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరెంట్ బిల్లును తాతకుంట్ల సిపిఎం శాఖ కార్యదర్శి గద్దల రాము దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెరగటం వల్ల పేద ప్రజలకు పెనుభారంగా మారుతుందని నిత్యావసర ధరలు పెరగటానికి విద్యుత్ ఛార్జీలు కూడా కారణమవుతున్నాయని, స్మార్ట్ మీటర్లను బిగించవద్దని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గద్దల రామకృష్ణ వెంకయ్య చెన్నారావు, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాలు విడుదల

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం బ్రాంచ్ కెనాల్ నుండి చెవుటూరు మేజర్ కెనాల్‌కు సాగర్ జలాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం కార్యాలయ ఇన్చార్జి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్ఎ ఆదేశాల మేరకు సాగర్ జలాలను విడుదల చేశామన్నారు. నీటి సంఘం సభ్యుల సమక్షంలో మైలవరం కెనాల్ నుంచి దిగువ ఉన్న చెవుటూరు మేజర్‌కు 100 క్యూసెక్కుల నీరును విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు బొందలపాటి సుధాకర్ రావు, ఎన్ ఎస్ పి డి ఇ, ఎన్ఎస్పిఏఈ, రైతులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - మైలవరం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడి పందేలు నిర్వహిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ అబ్దుల్ దరియా అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కోడిపందేలు నిర్వహించిన వారిపై తీసుకునే చర్యల గురించి మండల లెవెల్ కమిటీ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని, కోడి పందేలు నిర్వహించనీయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కోడిపందేలు నిర్వహించిన పాల్గొన్న వారిపై సెక్షన్ 10, ఎపి గేమింగ్ యాక్ట్ 1974 సెక్షన్ 34, జంతు హింస నివా రణ చట్టం, 1960 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాలేరు వంతెన పున:ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు వరద ఉధృతికి దెబ్బతిన్న గరికపాడు వద్దగల పాలేరు వంతెన శుక్రవారం పూర్తి కావడంతో ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దానిని పున:ప్రారంభించారు. నాలుగు నెలలుగా వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య ప్రత్యేక చొరవ తీసుకొని 65 నెంబర్ జాతీయ రహదారి పీడీ నాగేశ్వరరావుతో మాట్లాడి వంతెన మరమ్మతులు త్వరగా పూర్తయ్యేలా తన వంతు చర్య తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రాకపోకలు సాగించేందుకు తాతయ్య జెండా ఊపి రాకపోకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, కసుకుర్తి శ్రీనివాసరావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, మాదినేని నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
శనివారం 11 జనవరి 2025

ఆకట్టుకుంటున్న 'నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్‌పో'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మొఘల్‌రాజపురం ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో చేనేత కార్మికులు, చేనేత ఏజెన్సీలకు చెందిన చేనేత ఉత్పత్తులు, చేతివత్తులవారి ఖాదీ ఉత్పత్తుల అమ్మకం కోసం 'నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్‌పో 2024-25' కొనసాగుతోంది. ఈ ప్రదర్శన, అమ్మకాలు ఈనెల 8 నుండి 14వ తేదీ వరకు ఏడు రోజులపాటు సాగుతున్నాయి. విజయవాడలోని ఎన్‌హెచ్‌డిపి పథకం చేనేత మార్కెటింగ్ సహాయంతో, చేనేతదారుల సేవా కేంద్రం, భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ చేనేతదారుల అభివద్ధి కమిషనర్ ఆధ్వర్యాన ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఈనెల 8న ఈ ఎక్స్‌పోకు ప్రారంభోత్సవం చేశారు. ఈనెల 9న రాష్ట్ర ప్రభుత్వం, సాంస్కృతిక నత్యం, వీవర్స్ సర్వీస్ సెంటర్ వారు ఫ్యాషన్ షో నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సాంప్రదాయ చేనేత చీరల చక్కదనం, ఆకర్షణను ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. గుంటూరులోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విద్యార్థులు అద్భుతమైన ఫ్యాషన్ షోలో తమ సజనాత్మకత, ప్రతిభను ప్రదర్శించారు. ఈనెల 11న సాంస్కృతిక నత్యం, అనంతరం తదుపరి కార్యకలాపం జరుగుతాయి. ఉప్పాడ జమ్దానీ సిల్క్ చీర, కాటన్ చీర, మంగళగిరి కాటన్ అండ్ సిల్క్ చీర, చీరాల కుప్పడం సిల్క్ చీర, పెడన కలంకారీ కాటన్ చీర, ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీకాళహస్తి పెన్ కలంకారీ చీర, మహారాష్ట్ర నుండి పైథానీ సిల్క్ చీర ఫ్యాషన్ షోలో ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ నుండి 29 మంది, వివిధ రాష్ట్రాల నుండి 20 మంది పాల్గొంటున్నారు. మొత్తం 49 మంది చేనేత కార్మికులు, చేనేత సంఘాలు, చేనేత ఏజెన్సీలు, అలాగే ఆప్కో, లేపాక్షి, తమిళనాడు కో-ఆప్టెక్స్ పాల్గొంటున్నాయి. వెంకటగిరి కాటన్, సిల్క్ చీరలు, ఉప్పాడ జమ్దానీ చీరలు, ధర్మవరం సిల్క్ చీరలు, చీరాల కుప్పడం చీరలు, మంగళగిరి కాటన్ చీరలు, డ్రెస్ మెటీరియల్, ధర్మవరం పావడలు, పొందూరు షర్టింగ్, బెడ్ షీట్లు, ఆంధ్రప్రదేశ్, గద్వాల్ పొలాక్ చీరలు, నారాయణపల్లి, గద్వాల పొదల చీరలు, సమాప్త చీరల విస్తత శ్రేణి ఇక్కత్, ఇక్కత్ డ్రెస్ మెటీరియల్స్, టై, డై బెడ్ షీట్లు, డర్రీస్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ నుండి బనారస్ బ్రోకేడ్ చీరలు, రాజస్థాన్ నుండి కోట డోరియా చీరలు, బీహార్, జార్ఖండ్ నుండి సిల్క్ చీరలు, మహారాష్ట్ర నుండి పైతాని చీరలు, పశ్చిమ బెంగాల్ తంగలి చీరలు, దేశం నుండి ధోలి చీరలు, ఢోడియోలే, మధ్యప్రదేశ్ నుండి సుధీరి చీరలు, అలాగే హస్తకళ ఉత్పత్తులు, ఖాదీ ఉత్పత్తులు ఈ ఎక్స్‌పోలో అందుబాటులో ఉన్నాయి. విజయవాడ నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ చేనేత సేవా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహు కోరారు.

వేతనాలు చెల్లించాలని నిరసన

పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీలో పనిచేస్తున్న తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తాడిగడప సెంటర్ లో నిరసన శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ జీతాలు కోసం మూడు నెలల నుంచి ఎదురుచూస్తున్నా ఇంత వరకు వేయకపోవడం దుర్మార్గమన్నారు. పండగపూట వెంటనే జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. సిఐటియు పెనమలూరు మండలం నాయకులు ఎస్కే, మస్తాన్వలి, తడి పొడి చెత్త అండ్ డ్రైవర్ల సిఐటి సంఘం అధ్యక్షులు నేరెళ్ల, తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్ల సిఐటియు కార్యదర్శి „ నరేంద్ర, తడి పొడి చెత్త వ్యాన్ డ్రైవర్ల నాయకులు నరసింహారావు, కార్మికులు పాల్గొన్నారు.

ఎరువులపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సును నిర్వహిం చారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమీటోమె కెమికల్ రీజినల్ వారిచే రైతులకు అవసంమైన సస్యరక్షణ మందులపై అవగాహన కల్పించారు. మినుము పంటపై చీడపీడలు చేరకుండా ఉండేందుకు ఇటువంటి మందు లను ఉపయోగించాలని కంపెనీ వారు వివరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, మెరుగు పెరుమాళ్ళు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బిజెపి నాయకులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బందరులో దళితుల్ని అవమానిస్తూ కులం పేరుతో దూషించిన బిజెపి నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని, వాళ్ళ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కష్ణా జిల్లా అధ్యక్షులు సి హెచ్. రాజేష్ ఉపాధ్యక్షులు కొడాలి శర్మ ,పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల ఆనంద్ బెనర్జీ, పేటేటి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కుల దుహంకారంతో బిజెపి దేశంలో అనేక ప్రాంతాల్లో అనేక రాష్ట్రాల్లో దళితుల పైన, అట్టడుగు వర్గాలపై చేస్తున్న దాడులను ఖండించారు. మనవాదులు ఈ దేశ అత్యున్నత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ని పార్లమెంట్లో అమిత్ షా అవమానించారని, దీనిమీద అన్ని పార్టీలు కూడా దేశవ్యాప్తంగా పెద్ద ఉద్యమాలు చేశాయని గుర్తు చేశారు. మనువాద సిద్ధాంతాన్ని దేశ ప్రజలపై రుద్దడానికి బిజెపి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ దేశాన్ని మతపరంగా కులాల పరంగా విడదీయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని, ఈ విషయాన్ని బిజెపిలో ఉన్న దళిత సోదరులందరూ గమనించాలన్నారు

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన జరిపారు. ఆ సంఘ నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇళ్ళు నిర్మాణం కు 4 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, 50 సంవత్సరాల నిండిన వారికి పెన్షన్ లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికీ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొండా వీరాస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం గన్నవరం ఏరియా కార్యదర్శి తిరివీది సుబ్బారావు నాయకత్వం లో నిరుపేదలతో భారీ ర్యాలీ నిర్వహించారు. సంఘం నాయకులు కటెవరపు విజయ్ రావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని ఎస్వీఎల్ కాంతి కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం అంబరాన్నంటాయి. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం వారి ఇంటి వద్ద నుండి సంప్రదాయవద్దంగా ఎడ్ల బండిపై డప్పు వాయిద్యాలతో కళాశాలకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఆవరణలో పొట్టేలు పోటీలు కోడిపుంజుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు కర్ర సాము ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం వెంకటరావు భోగిమంటలను వెలిగించగా విద్యార్థినులు రకరకాల నత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలకు వెంకట్రామ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, టిడిపి సీనియర్ నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, ఎస్వీఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ వసుమతి, ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో సంక్రాంతి సంబరాలు : అవనిగడ్డ లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులు సంక్రాంతి ముగ్గులు భోగిమంటలు కోడిపందాలు వేసి ఆటల పాటలతో అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమల పుష్పం, కరస్పాండెంట్ సిస్టర్ మౌళి థామస్, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని ఫాదర్ బియాంకి ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీషు మీడియం ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అంజలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాతి పండుగను ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహించాలన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాణి విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : పాశ్చాత్య పోకడల మోజులో పడి పల్లె సంస్కతిని, పండుగలను నేటి తరం మరిచిపోతున్నారని వీరవల్లి వాణి విద్యానికేతన్ ప్రిన్స్‌పాల్ నందిగం రవికుమార్ అన్నారు. శుక్రవారం సంక్రాంతి విశిష్టత తెలిపేలా బాపులపాడు మండలం వీరవల్లి వాణి విద్యానికేతన్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలను ప్రిన్సిపల్ నందిగం రవికుమార్, రమ దంపతులు ప్రారంభించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణఅంతా రంగవల్లులతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులతో కలిసి సరదగా భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఎదురుమొండి దీవిలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి- నాగాయలంక : నాగాయలంక మండలం ఎదురుమొండి జడ్పీ హైస్కూలులోకన్నా జనార్ధనరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దీవుల సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా బహుమతులు అందించారు. మాజీ ఎంపీపీ కన్నా నాగరాజు, టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, నాగాయలంక ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు (నానీ), సర్పంచ్ కన్నా సుధా కీర్తన, నాచుగుంట సర్పంచ్ సైకం నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలోని సెయింట్ ఆన్స్‌లో...



నాగాయలంక మండలం ఎదురుమొండిలో...

తంబి నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : క్రైస్తవులకు సమిష్టి దివ్యబలి పూజ అత్యంత ప్రాముఖ్యమైన ప్రార్థన అని విజయవాడ పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ భావన విజయరాజు అన్నారు. బ్రదర్ జోసఫ్ తంబి 80 వ వర్ధంతి సందర్భంగా జనవరి 13 నుండి 15 వరకు జరుగు మహోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ తలపెట్టిన నవదిన ప్రార్థనలో భాగంగా 7వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన పూజ బలిలో ఫాదర్ జయరాజు మాట్లాడుతూ దివ్య పూజా బలి విషయంలో బ్రదర్ జోసఫ్ తంబి మనకి ఎంతో ఆదర్శమని, దివ్య భుజాపలి పట్ల దివ్యసప్రసాదం పట్ల అచంచల విశ్వాసాన్ని పెంచుకోవాలని కతోలిక విశ్వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో పుణ్యక్షేత్రం రెక్టర్ రేవ ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు రెవ ఫాదర్ అభిలాష గోపు, సహాయక గురువులు రెవరెండ్ ఫాదర్ భావన విజయరాజు, విశ్వాసులు పాల్గొన్నారు.

12న తాడంకి పాఠశాల శతాబ్ది ఉత్సవాలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : తాడంకి ఉన్నత పాఠశాలకు వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను 12వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ అధ్యక్షులు ఏనుగు మస్తాన్రావు జరిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిందని, పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావడానికి పాఠశాలలో చదివిన విద్యార్థులు శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. రహదారి పక్కన ఉన్న ఈ పాఠశాల బ్రిటీష్ కాలంనాటిదన్నారు. ఈ ఉన్నత పాఠశాలలో చదివి వివిధ వత్తుల్లో స్థిరపడిన వారందరూ పాల్గొంటారని ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ఏసుపాదం మృతికి సంతాపం

పామర్రు: పామర్రుకు చెందిన కార్పెంటర్, కాలనీ శాఖ సభ్యుడు ఇటికాల ఏసు పాదం గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారు. ఆయన మృతికి పామర్రు సిపిఎం మండల కమిటీ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. ఆయన కుటుం సభ్యులను మండల కార్యదర్శి ఓ గంగాధర్, ముళ్ళపూడి విల్సన్, వేము పెదబాబు, ఇంటి రాజు, కాటూరి నాగభూషణం తదితరులు పరామర్శించి సానుభూతి తెలిపారు.

బిల్డింగ్ ప్లాను అప్రూవల్ అధికారాలు పంచాయతీలకు ఇవ్వాలి

ప్రజాశక్తి-కంకిపాడు : గ్రామ పంచాయతీల పరిధిలోని బిల్డింగ్ ప్లాన్స్ అప్రూవల్ అధికారాలను, పట్టణాభివద్ధి సంస్థలు ఉడా పరిధి నుండి తప్పించి, గతంలో మాదిరిగానే ఆయా పంచాయతీలకే కట్టబెట్టాలని కంకిపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. వివిధ వార్తా ఛానళ్ళలో ఆయా మునిసిపాలిటిల పరిధిలోని బిల్డింగ్ అప్రూవల్ అధికారాలను ఆయా మునిసిపాలిటిలకే తిరిగి కట్టబెడుతున్నట్లుగా వచ్చిన వార్తలపై స్పందిస్తూ, పట్టణాభివద్ధి సంస్థలను ఏర్పాటు చేయక ముందు, బిల్డింగ్ అప్రూవల్ అధికారాలు ఆయా గ్రామ పంచాయతీలకే ఉండేవని, సామాన్య ప్రజలకు తమ స్వంతి ఇంటి కల నెరవేర్చుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సులభంగా అనుమతులు తెచ్చుకునే వారని అన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ కూడా రాసినట్లు తెలిపారు.

విద్యార్థినులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిసీ వసతి గహం విద్యార్థినులకు ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్ ఎంవివి ఎస్ వి ప్రసాద్ ఆర్థిక వితరణ తో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల చదువుతు బిసి వసతి గహంలోని 85 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 52 మందికి కళ్ళజోళ్ళు అవసరం కాగా గుర్తించి 15వేల రూపాయల విలువగల కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ లయన్స్ క్లబ్ సభ్యులు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠకులకు అవగాహన పెంచడంతోనే రచయితకు సంతృప్తి : గోళ్ల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పాఠకుల అవగాహన పెంచడంలోనే రచయితకు ఆత్మసంతప్తి లభిస్తుందని ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు, ప్రముఖ రచయిత గోళ్ల నారాయణరావు అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం తొమ్మిదో రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై రెండో కార్యక్రమంగా 'జీవితం - ఒక అవగాహన' పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు నారాయణరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జీవితాన్ని తనదైన కోణంలో పరిశీలించి, తర్వాతి తరాలకు అవగాహన కల్పించడం కోసం రచయిత చేసిన కషిని ప్రశంసించారు. యువజన సంక్షేమం పూర్వ అధికారి వెలగా జోషి మాట్లాడుతూ సమాజంలోని వివిధ పరిణామాలపై స్పష్టమైన అవగాహన ఉన్న రచయిత జమ్ముల చౌదరయ్య...తన అవగాహనను ఈ రచనలో చక్కగా చిత్రీకరించారన్నారు. పుస్తక మహోత్సవ సంఘం గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీ మాట్లాడుతూ ఇలాంటి రచనల ఆవిష్కరణ వల్ల పుస్తక మహోత్సవం విలువ పెరుగుతుందన్నారు. టివి జర్నలిస్టు కంచర్ల జయరాజు మాట్లాడుతూ జీవితంలోని వివిధ సందర్భాలను ఈ రచనలో చక్కగా ఆకట్టుకునేలా చిత్రీకరించారన్నారు. ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు ఈ రచనను పరిచయం చేస్తూ, ఒక అధ్యాపకునిగా అనేక తరాల విద్యార్థులతో, వారి జీవితాలతో అనుబంధం ఉన్న రచయిత, వాటిని అందరికీ ఉపయుక్తంగా అక్షర రూపంలోకి తెచ్చారని కొనియాడారు. దీనిని చదివితే మానవ సంబంధాల వివిధ పరిణామాలు కనబడతాయన్నారు. పుస్తక మహోత్సవం సంఘం అధ్యక్షులు కె.లక్ష్మయ్య, రచయిత జమ్ముల చౌదరయ్య, లంకా జానయ్య తదితరులు సభలో ప్రసంగించారు.

పుస్తకాలు జ్ఞాన ప్రపంచంలోకి తీసుకెళ్లే కిటికీలు

ఐఎఎస్ అధికారి, సమగ్ర శిక్షా అభియాన్ పీడీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పుస్తకాలు వ్యక్తులను జ్ఞాన ప్రపంచంలోకి తీసుకెళ్లే కిటికీలని ఐఎయస్ అధికారి, సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తకమహోత్సవం తొమ్మిదో రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై మూడో కార్యక్రమంగా నేషనల్ బుక్ ట్రస్ట్ వారి సభలో 'పలహారాల చెట్టు', 'పుత్తడి బొమ్మతో స్నేహం', 'మాట్లాడే గడియారం', 'చిక్కుముడి' అనే అనువాద బాల సాహిత్య రచనలను ఆవిష్కరించారు. ఈ సభలో శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్... పాఠశాల గ్రంథాలయాల్లో బాలలకు అవసరమైన అన్ని పుస్తకాలూ అందుబాటులో ఉంచడానికి ప్రయత్నిస్తోందన్నారు. పిల్లల పుస్తకాల్లో నేషనల్ బుక్ ట్రస్ట్ వారి ప్రమాణాలు ఎంతో ఉన్నతంగా ఉంటాయన్నారు. దీంతో పిల్లల పుస్తకాల ఎంపిక సులువవుతోందన్నారు. అయితే ఈ పుస్తకాల వినియోగంపై ఉపాధ్యా యులకూ,

విద్యార్థులకూ, తల్లి దండ్రులకూ అవగాహన పెంచాల్సి ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన నేషనల్ బుక్ ట్రస్టు కార్యవర్గ సభ్యులు జి.వల్లీశ్వర్ మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటానికి నేషనల్ బుక్ ట్రస్టు విస్తతంగా కృషి చేస్తోందని వివరించారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ నేషనల్ బుక్ ట్రస్ట్ వారు అతి పెద్ద బుక్ ఫెయిర్ నిర్వహించబోతున్నారని వెల్లడించారు. దేశంలోని అన్ని ప్రాంతాలకూ, అన్ని ప్రాంతాలవారి సమాచారాన్ని తెలియజేయడానికి ఈ సంస్థ తన రచనలు, అనువాదాల ద్వారా ప్రయత్నిస్తోందన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ దక్షిణ ప్రాంత బాధ్యులు పత్తిపాక మోహన్ మాట్లాడుతూ పిల్లల కోసం తమ సంస్థ అనేక వర్క్‌షాపులు నిర్వహిస్తోందని వివరించారు. బాల సాహితీవేత్త ముంజులూరి కృష్ణకుమారి మాట్లాడుతూ పిల్లలకు ఆసక్తి కలిగించేలా పుస్తకాలను ముద్రించాలని ప్రచురణకర్తలకు సూచించారు. ఆ దిశలో నేషనల్ బుక్ ట్రస్ట్ వారి కషిని అభినందించారు. పిల్లలకు కథలు, పుస్తకాలు చదివే అలవాటు చేస్తే వారిని మొబైల్ తదితర దురలవాట్ల నుండి దూరంగా ఉంచొచ్చన్నారు. బాల సాహితీవేత్త అమరవాది నీరజ మాట్లాడుతూ నేషనల్ బుక్ ట్రస్ట్ అనువాద రచనలు చదవడం వల్ల పిల్లల మనసులు, ఆలోచనలు వికసితమవుతాయనీ, వారికి దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కతులపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. పుస్తక మహోత్సవ సంఘం అధ్యక్షులు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ దేశంలో ప్రజలతో, పిల్లలతో పుస్తకాలు చదివించడానికీ, చదివించే అలవాటును పెంచడానికి నేషనల్ బుక్ ట్రస్టు చేస్తున్న కషిని అభినందించారు. పుస్తక ప్రచురణకర్తలందరికీ నేషనల్ బుక్ ట్రస్ట్ ఉన్నత ప్రమాణాలు ఏర్పరిచి స్థిరపరుస్తోందన్నారు. నేషనల్ బుక్ ట్రస్టు వారు ఆంధ్రప్రదేశ్‌లో శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. సర్వశిక్షాఅభియాన్ వారు ప్రభుత్వేతర ప్రచురణకర్తల పుస్తకాలను కూడా కొనే అవకాశాలను గట్టిగా పరిశీలించాలన్నారు. జ్ఞానప్రసూన, పవన్ సాయి అనే బాలలు పుస్తకాలను సమీక్షించారు.

చరిత్ర ఖాళీలను సాహిత్యం పూరిస్తుంది

అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చరిత్రలో ఏర్పడిన ఖాళీలను సాహిత్యం పూరిస్తుందని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తకమహోత్సవం తొమ్మిదో రోజు శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై మొదటి కార్యక్రమంగా డాక్టర్ నక్కా విజయరామరాజు రచించిన 'మా హాస్టల్ కథలు' కథాసంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొన్ని దశాబ్దాల క్రితం గుంటూరు మెడికల్ కళాశాల చుట్టుపక్కల చిన్న ప్రాంతంలో జరిగిన సంఘటనలను రచయిత హద్యంగా వర్ణించారన్నారు. తమ సొంత విషయాలను కూడా పాఠకులందరినీ ఆకట్టుకొనేలా రచించారన్నారు. ఒక గొప్ప రచయితకు ఉండాల్సిన రచనా నైపుణ్యాలు, వ్యక్తిత్వ పరిణితి ఈ రచయితకు ఉన్నాయని ఈ రచన నిరూపిస్తోందన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ నక్కా విజయకుమార్ అనతికాలంలోనే తెలుగు పాఠకుల హదయాలలో ముద్రవేసిన రచయితగా ఎదిగారన్నారు. ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ హాస్టలు జీవితాన్ని ఎంతో హద్యంగా, ఆకర్షణీయంగా వర్ణించిన ఈ రచన హాస్టల్లో చదవనివారని అసూయపరులను చేస్తుందన్నారు. ఆచార్య గడ్డం విజయసారథి మాట్లాడుతూ చిన్నచిన్న పదాలతో సహజమైన నుడికారంతో పాఠకుల హదయాలను మెలిపెట్టే భావాలను గొప్పగా వెల్లడించారన్నారు. మల్లవరపు ప్రభాకరరావు మాట్లాడుతూ హాస్టల్ నేపథ్యంగా ఆనాటి సామాజిక పరిస్థితులకు చక్కగా అద్దంపట్టాయన్నారు. నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ

మనుషుల్లో మానసిక ఆర్ధ్రత పెంచేందుకు, మానవీయ విలువలు పెంపొందించేందుకు నక్కా విజయరామరాజు కథలు ఉపయోగపడతాయన్నారు. అలాగే రామోజీరావు సాహిత్యవేదికపై రెండో కార్యక్రమంగా 'జీవితం - ఒక అవగాహన' పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రా అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, ఎస్ఆర్ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ వెలగా జోషి, పుస్తకమహోత్సవ సంఘం గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీ, టివి జర్నలిస్టు జయరాజు తదితరులు ప్రసంగించారు. మూడో కార్యక్రమంగా నేషనల్ బుక్ ట్రస్ట్ వారి సభలో 'పలహారాల చెట్టు', 'పుత్తడి బొమ్మతో స్నేహం', 'మాట్లాడే గడియారం', 'చిక్కుముడి' అనే అనువాద బాల సాహిత్య రచనలను ఆవిష్కరించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఐఎఎస్ అధికారి, సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు 'దాచేస్తే దాగని సత్యం - జీవపరిణామం' పుస్తకాన్ని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు ఆవిష్కరిస్తారు. దీంతోపాటు పిల్లల కోసం 'సులభంగా సైన్సు నేర్చుకుందాం' కార్యక్రమం కూడా ఉంటుంది. రతన్ టాటా ప్రతిభా వేదికపై జరిగే ఈ కార్యక్రమంలో జెవివి ప్రచురణల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కట్టా సత్యప్రసాద్ రచించిన ఈ పుస్తకావిష్కరణలో ఇంకా మాజీ ఎంఎల్‌సిలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎం.గేయానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.
- సాయంత్రం 7 గంటలకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ పుస్తకావిష్కరణ (రతన్ టాటా పిల్లల ప్రతిభా వేదికపై)

ఉత్కంఠ భరితంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజనమైత్రికి బాటలు అనే నినాదంతో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల్లో భాగంగా జరుగుతున్న క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. మొత్తం 13 టీమ్‌లు ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనగా గురువారం సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో సహారా, ఎంఎస్ఆర్‌టీమ్‌లు ఫైనల్‌కు చేరాయి. శుక్రవారం ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ రసవత్తంగా జరగనుంది. ఈ క్రికెట్ పోటీలు ప్రజా సంఘాల నాయకులు షేక్ గౌస్‌మియా, ఎస్.ప్రణయ్ తేజ, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా రవికుమార్, చల్ల శ్రీనివాసరావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

మౌలిక వసతులు కల్పిస్తే అద్భుత ఫలితాలు : ఎంపి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రీడలకు, క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక పి.బి.సిద్ధార్థ కళాశాల మైదానంలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ జాతీయ బాలికల వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభలో కేశినేని శివానాథ్ మాట్లాడుతూ క్రీడలకు తగినన్ని మౌలిక వసతులు లేవని అందుకే క్రీడల్లో ఆశించినంత ఫలితాలు రాష్ట్రానికి రావడం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని క్రీడా హబ్‌గా మార్చడానికి ప్రణాళిక రూపొందించారని తొందరలోనే రాష్ట్ర క్రీడాకారులకు అన్ని క్రీడా వసతులు అందుతాయని చెప్పారు. తమిళనాడు, కర్నాటక ఇతర రాష్ట్రాలలో క్రీడా వసతులు పుష్కలంగా ఉన్నాయని అందువల్లే వారు క్రీడల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో ఉన్న 140 ఉన్నత పాఠశాలలకు క్రీడా పరికరాలను అందజేస్తున్నట్టు వెల్లడించారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి

మాట్లాడుతున్న ఎంపి కేశినేని శివనాథ్

ప్రభుత్వం కంకణం కట్టుకుందని గత ఏడాది రూ.29కోట్లతో రాష్ట్రంలో ఉన్న 34 వేల పాఠశాలలకు క్రీడా సామాగ్రి అందజేస్తే ఈ ఏడాది రూ.40 కోట్లతో అందజేస్తున్నామన్నారు. పాఠశాలల క్రీడలకు కూడా క్రీడాకారులు జిల్లా జట్ల ఎంపికలు సమయంలో ఇబ్బందులు కలుగకుండా వారికి మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని దేశంలో నే ఇటువంటి చర్యలు ఎవరు చేపట్టలేదని ఆ ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ ఏడాది జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు 38 పతకాలు సాధించారని తెలిపారు. రాష్ట్ర స్కూల్‌గేమ్స్ కార్యదర్శి జి.భాను మూర్తి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సమగ్ర శిక్ష స్కూల్ గేమ్స్‌కు ఆర్థికంగా కానీ క్రీడాకారుల సదుపాయాల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు.

చెస్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం వేదికగా ప్రపంచ చదరంగ సమాఖ్య, అఖిల భారత చదరంగ సమాఖ్య సౌజన్యంతో జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు 10 లక్షల నగదు బహుమతితో నిర్వహిస్తున్న భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ 2వ ఇంటర్నేషనల్ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్-2025 పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్య అతిథిగా విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ కే ఖాసిం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొదటి ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.